క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

ఖానాపురం : పండ్ల తోటలు, ఆయిల్‌పాం సాగు కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధిహామీ కార్డు, పట్టాపాస్ బుక్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ బుక్, గ్రామ సభ తీర్మానం ద్వారా ఎంపిక కాబడిన రైతులు అర్హులని తెలిపారు. గుంతలు తీయడం, డ్రిప్ సిస్టం అమర్చడం మూడు సంవత్సరాల నిర్వహణ లాంటివి ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతులు ఈనెల 31 లోపు గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు అందించాలని సూచించారు.

ఆర్థికసాయం



గీసుకొండ : గీసుకొండకు చెందిన చినగారి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అదే గ్రామానికి చెందిన స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.5వేల ఆర్థిక సాయం చేయగా ఆ మొత్తాన్ని గురువారం మృతుడి తండ్రి సాయిబాబాకు సర్పంచ్ బాబు అందించారు.

రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద శివారు వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి గురువారం ఉదయం వర్ష బీభత్సానికి చెట్టు కూలిపోయింది. దీంతో ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న సర్పంచ్ సుంకరి సాంబయ్య పంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించి చెట్టును తొలగించారు.

స్తంభం విరిగి విద్యుత్‌కు అంతరాయం



పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి విద్యుత్ స్తంభం విరిగి వైర్లు తెగిపోయాయి. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్ విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా స్తంభం వేయించారు. కార్యక్రమంలో అధికారులు జేఎల్‌ఎం రవి, మోహన్, విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగా మ్యాట్ల పంపిణీ



గీసుకొండ : మండలంలోని మరియపురంలో నిర్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగా చేసే మహిళలకు గురువారం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి ఉచితంగా యోగా మ్యాట్లను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి రోజు మహిళలు ఇక్కడి కేంద్రంలో యోగా చేస్తుండగా ఎక్కువ రోజులు సాధన చేసిన వారికి ప్రోత్సాహకంగా నగదు బహుమతులను కూడా అందిస్తున్నారు. అలాగే గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద పశువుల షెడ్ నిర్మించుకున్న రగుసాల విజయకు మంజూరైన రూ.39,650 చెక్కును సర్పంచ్ అందించారు.

కరపత్రాల ఆవిష్కరణ



చెన్నారావుపేట : పాత పెన్షన్ సాధన రథ యాత్ర నేడు నర్సంపేటకు చేరుకుంటున్నందున సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు, అన్ని సంఘాల బాధ్యులు విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న, కార్యదర్శి అజ్మీరా స్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో 33 జిల్లాల పాత పెన్షన్ సాధన రథయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్ర పాకాల సెంటర్ నుంచి గెస్ట్‌హౌస్ వరకు పాదయాత్ర సాగుతుందని, రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సమావేశం ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30వరకు సమావేశంలో అన్ని శాఖలలో పనిచేసే ఉద్యోగులు హాజరు కావాలన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం..

ఐనవోలు : రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 2021–22 సంవత్సరానికి సంబంధించి మొక్కజొన్న రైతులకు పంటనష్టం రూ.3,28,320 విలువగల చెక్కులు మంజూరు కాగా 95 మంది లబ్ధిదారులకు అందజేశారు. మండల రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ మునిగాల సంపత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు గొప్ప పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.



నల్లబెల్లి: మత్తడి పోస్తున్న వెంకటాపురం చెరువు



ఖానాపురం: ఉధృతంగా ప్రవహిస్తున్న పాకాల వాగు



నర్సంపేట రూరల్: గురిజాల లోలెవల్ కాజ్‌వేపై ప్రవహిస్తున్న నీరు

ఎడతెరిపిలేని ముసురు

జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది. ఆయా మండలాల్లోని చెరువులు, కుంటలు, వాగులు మత్తడి పోస్తున్నాయి. దీంతో రైతన్నలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఎల్లాయగూడెం – పాపయ్యపేట మధ్యలో, గురిజాలలో లోలెవల్ కాజ్‌వే పై నుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. వరదతో పొలాలు చెరువును తలపిస్తున్నాయి. జల్లీ గ్రామానికి చెందిన బోడ స్వాతి ఇంటి గోడ కూలిపోయింది. ఇప్పుడిప్పుడే మొలకెత్తిన పత్తి, మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లనుంది. కొన్ని గ్రామాల్లోని చెరువు, మాటు కుంటలు మత్తడి పోస్తుండడంతో గ్రామస్తులు వలలతో చేపలు పడుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రాయపర్తి: రాగన్నగూడెంలో మత్తడిపోస్తున్న వనంవారి మాటు



చెన్నారావుపేట: ఎల్లాయగూడెంలో కాజ్‌వే పై..



దుగ్గొండి: మత్తడి పోస్తున్న పెద్ద చెరువు



నర్సంపేట: వరద నీటిలో మొక్కజొన్న చేను



రాయపర్తి: చేపలు పడుతున్న గ్రామస్తులు



చెన్నారావుపేట: ఉధృతంగా మున్నేరు వాగు



వర్ధన్నపేట: జలమయమైన తహసీల్ కార్యాలయం



వర్ధన్నపేట: కుమ్మరిగూడెంలో బాధితులు



నెక్కొండ: వరద నీటిలో మునిగిన పత్తి పంట



చెన్నారావుపేట: జల్లీలో కూలిన గోడ వద్ద స్వాతి



నర్సంపేట పట్టణంలో జలమయమైన రోడ్డు

ఆర్డీఓకు సన్మానం



ఆర్డీఓను శాలువాతో సత్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట : నర్సంపేట ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన కృష్ణవేణిని నర్సంపేట తెలంగాణ స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్‌లో స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల నిర్వహణకు తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆర్డీఓను వారు కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో తమవంతు పాత్ర నిర్వహిస్తున్న సమాజ సేవకులకు ఎల్లప్పుడూ తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తహసీల్దార్ రామ్మూర్తి, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకుడు గిరిగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, సేవా సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, ఏఎస్‌ఆర్ సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, వినియోగదారుల మండలి ప్రతినిధులు నాగెల్లి సారంగం గౌడ్, రాజోజు రవీందర్, స్వేచ్ఛశ్రీ సంస్థ నిర్వాహకురాలు పైస వసంతకుమారి, సునీత, ఛాయా సంస్థ .. కోట డేవిడ్, లీడ్ సంస్థ.. కాసుల రవికుమార్, వెంకటాచారి, పిట్టల సురేందర్ పాల్గొన్నారు.

గంగు భానుమూర్తికి నివాళి

ఐనవోలు : శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ఈఓ కార్యాలయంలో గంగు భానుమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దేవాలయ అర్చక ఉద్యోగులు గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అర్చక, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు పాతర్లపాటి నరేశ్ శర్మ, అద్దంకి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. దేవాదాయ, ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న 3,600 మంది అర్చక ఉద్యోగులకు ప్రభుత్వం తరపున ట్రెజరీ జీతాలకు, అభ్యున్నతికి భానుమూర్తి కృషిచేశారని కొనియాడారు.

బురదరోడ్డుపై నాటు వేసి నిరసన



నాటు వేసి నిరసన తెలుపుతున్న గిరిజనులు

చెన్నారావుపేట : తమ గ్రామానికి బీటీ రోడ్డు వేయడం లేదని మండలంలోని లింగాపురం గ్రామ పంచాయతీ శివారులోని మేగ్యతండా గిరిజనులు గురువారం బురదరోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లింగాపురం నుంచి మేగ్యతండాకు వెళ్లే రోడ్డు బురదమయంగా మారడంతో నడవలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ప్రభుత్వాలు మారిన ఇంకా గిరిజన తండాలో ఏ మాత్రం మార్పు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకు స్పందించి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తండా ప్రజలు కోరుతున్నారు.

బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్



చెన్నారావుపేట: తీజ్ వేడుకల్లో పాల్గొన్న దొంతి



ఖానాపురం: వేడుకల్లో గిరిజనులు, నాయకులు

చెన్నారావుపేట : బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ అని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని కాల్‌నాయక్‌తండాలో గురువారం తీజ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గోధుమనారు, బుట్టలు తీసీ యువతులకు అందించారు. ఈ వేడుకల్లో గిరిజన మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

తీజ్ వేడుకల్లో పెద్ది స్వప్న

చెన్నారావుపేట మండలంలోని అమ్మ తండా, పాపయ్యపేట, కాల్‌నాయక్ తండాల్లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ జక్క అశోక్, జున్నూతుల రాంరెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, కంది కృష్ణచైతన్య, సర్పంచ్ కొండవీటి పావని, ప్రదీప్‌కుమార్, రజిత వీరన్న, మొగిళి రమాదేవి, కేశవరెడ్డి, నాయకులు ఉన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు

ఖానాపురం : మండలంలోని మనుబోతులగడ్డ, కొత్తూరు గ్రామాల్లో తీజ్ పండుగ వేడుకలను బంజారాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోధుమ నారు బుట్టలతో సాంప్రదాయ నృత్యాలు చేస్తూ గ్రామ శివారులోని చెరువుల వద్దకు వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మహాలక్ష్మి వెంకటనర్సయ్య, గిరిజన ప్రజలతో కలిసి సందడి చేశారు. తీజ్ వేడుకల్లో బాలునాయక్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, స్థానికులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

నర్సంపేట : డబుల్‌బెడ్రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో పాటు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, డీకే అరుణ, ఈటల రాజేందర్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జాతీయ, రాష్ట్ర నాయకులను హౌస్ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వడ్డేపల్లి నర్సింహరాములు, జూలూరి మనీష్, కొంపెల్లి రాజు, రామాంజనేయులు, దామోదర్‌రెడ్డి, పంజాల రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు నూనె రంజిత్, నాయకులు పృధ్వీ, గూడూరు సందీప్, ఠాకూర్ విజయ్‌సింగ్, సామల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి అరెస్ట్ సరికాదు

రాయపర్తి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని అరెస్ట్ సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డబుల్‌బెడ్రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్తున్న బీజేపీ నాయకులను అధికార మదంతో పోలీసులు అత్యుత్సాహంతో అక్కడికి వెళ్లకుండా అడ్డగించి అరెస్ట్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

సవరణలో బీఎల్‌ఓలదే కీలక పాత్ర



మాట్లాడుతున్న తహసీల్దార్ దూలం మంజుల

నల్లబెల్లి : ఓటరు జాబితా సవరణలో బీఎల్‌ఓలు కీలకపాత్ర పోషించాలని తహసీల్దార్ మంజుల అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఓటరు జాబితా సవరణపై బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎల్‌ఎంటీలు రమేష్, కిరణ్, వెంకటేశ్వర్లు ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కల్పించారు. అనంతరం బీఎల్‌ఓలకు పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ప్రతిభ కనపర్చి ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ఈ సదస్సులో బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నెక్కొండ : రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు తమ స్కూల్ విద్యార్థులు ఎంపికై నట్లు ఆర్డీఎఫ్ ప్రధానోపాధ్యాయుడు చేరాలు తెలిపారు. మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని ఆర్డీఎఫ్ (రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్) పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో క్రీడా పాఠశాల ఎంపికలో ప్రతిభ చాటిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ముల్క ఐశ్వర్య, భూక్యా మీనాక్షి ఇటీవల జరిగిన అనేక క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పాఠశాలకు ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ బాబురావు, ఇన్‌చార్జ్‌లు నగేష్, విజేందర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌నాగేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అందుబాటులో పీఏసీఎస్ సేవలు



నాగారంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పెద్ది స్వప్న తదితరులు

నెక్కొండ : రైతులకు అండగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సేవలను వినియోగించుకోవాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని నాగారంలో నెక్కొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీఏసీఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు, రుణాలు, ఎరువులు, తదితర సేవలు అందిస్తున్నారని అన్నారు. అలాగే మండలంలోని రెడ్లవాడ, తోపనపల్లి, అలంకానిపేట, పెద్దకొర్పోలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సెంటర్లు ఆమె ప్రారంభించారు. నిరుద్యోగ మహిళలకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లావుడ్యా సరోజ, ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్‌లు మారం రాము, జలగం సంపత్‌రావు, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఏపీఎం శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

‘సమస్య పరిష్కరించే వరకు సమ్మె’



నల్లబెల్లి: దీక్షలో మాట్లాడుతున్న యాకుబ్ పాషా



ఖానాపురం: నిరసన తెలుపుతున్న కార్మికులు

సంగెం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్, సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి పర్మనెంట్ చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని మండల జేఏసీ నాయకుడు పోశాల రమేష్ అన్నారు. జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 15వ రోజు చేరుకుంది. నాయకులు వల్లెం సుదన్‌రెడ్డి, జాటోత్ నరేందర్, బోనాల రాజు, మచ్చిక జగన్, జక్కా వీరస్వామి, పాతూరి వెంకట్‌రావు, భిక్షపతి, రాజు, సారయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

ఖానాపురం : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె గురువారం కొనసాగింది. ఇందులో భాగంగా వర్షంలోనూ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో జీపీ కార్మిక మండల జేఏసీ అధ్యక్షుడు కాసు యాకయ్య, కార్మికులు ఉస్మాన్, వీరన్న, స్వామి, విజయ్, ఐలయ్య, సాంబయ పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 15వ రోజుకు చేరుకుంది. గాదం రాజాలు, పొన్నం రమేష్, పుట్టపాక రాజేందర్, భగవాన్‌రెడ్డి, స్వామి, యాకయ్య, కృష్ణమూర్తి, ముస్కు రాజు, భిక్షపతి, కుమారస్వామి, బచ్చయ్య, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం చర్చించాలి

నల్లబెల్లి : గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రతినిధుల బృందంతో తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరపాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా డిమాండ్ చేశారు. సమ్మెలో గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు, దుర్గనాల రాజు కుమార్, ఆసం రవి, గుగులోత్ రాజు, జాటోత్ సాంబయ్య, కూచన కిషన్, వెంకటస్వామి, పులి చక్రపాణి, గడ్డమీది తరుణ్, ఈర్ల రవి, రాజుకుమార్, కుమారస్వామి, రాజు, కిషన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ నిర్మాణ పనులు చేపట్టాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనే ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులు చేపట్టాలని, నెక్కొండ ఎస్సీ బాలుర ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను కళాశాల హాస్టల్‌గా ప్రమోట్ చేయాలని ఏబీఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎఫ్‌డీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఏఎస్‌డబ్ల్యూఓ వెంకట్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి సమస్య కలగకుండా చూడాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణలోకి పాములు, తేళ్లు తరచూ రావడం వల్ల భయం గుప్పిట్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. డివిజన్‌లో ఉన్న గురుకుల పాఠశాల, కళాశాలల హాస్టళ్ల సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్, విద్యార్థినులు మౌనిక, కావ్య, ప్రియాంక, సునీత, భాగ్యశ్రీ, వాణి, ప్రవళిక, మధుప్రియ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



రాయపర్తి : ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహా సభకు మాదిగ, మాదిగ ఉపకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజాస్వామికవాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్, వీహెచ్‌పీఎస్ నాయకులు జేరుపోతుల యాకయ్య, వశపాక విక్రమ్, ఐత యాకయ్య, కిట్టయ్య, కరుణాకర్, క్రాంతి, చెడుపాక విశాక్, గణేష్, అనిల్, నితిన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.